

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 383 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 2 ఏప్రిల్ 2025 | వెల : 4/-

## హెచ్‌సీయూ భూముల వివాదం..

# మంత్రులతో సీఎం రేవంత్



- హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం
- రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది.
- కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది.
- యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు

**హైదరాబాద్**

మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు. ఈ భేటీకి భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క హాజరయ్యారు. హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం. కాగా, హెచ్‌సీయూలో ఉద్రికత్త నెలకొంది. యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములకు సంబంధించి మొదలైన వివాదం క్రమంగా ముదురుతోంది. భూములు తమవంటే తమవేనంటూ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) వేర్వేరు వాదనలు వినిపిస్తూ 'ప్రకటనల యుద్ధానికి' తెరలేపాయి. మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. విపక్షాలు వారి పోరాటానికి మద్దతు పలకడమే కాకుండా, ప్రభుత్వ వైఖరిపై విరుచుకు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది. అయితే ఆ కంపెనీకి సామర్థ్యం లేద ని, కంపెనీ బోగస్ అని ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆ కేటాయింపుల్ని - మిగతా3లో



## 10 లక్షల మందితో..

# రజతోత్సవ సభ

- కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహాసభ.. కేసీఆర్
- సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేసం
- 154 ఎకరాల్లో సభా ప్రాంగణం
- అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే.. ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత.
- పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు.



## రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు

- సీఎం యోగి ఆదిత్యనాథ్
- భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు
- ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాధ్యత
- రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదు
- వ్యక్తిగతంగా తాను ఒక సాధువు
- రాజకీయాల్లో టైం ఫ్రేమ్ ఏమీ లేదు

# ఇంకా ఉంది

## బీజేపీ ఛీఫ్ విషయంలో..ఆచి తూచి అడుగులా...



- చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది
- ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయింది
- ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చు
- బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్

**హైదరాబాద్**

వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్. తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో - మిగతా3లో



## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

- ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం
- వారం రోజుల్లో రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు
- 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభం



## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన బీజేపీ
- బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ
- వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు
- బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

- సీఎం రేవంత్ రెడ్డి మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు..
- పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..
- త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం..
- కరీంనగర్లో తాగునీటికి డోకా లేదు..సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీపథకానికి శ్రీకారం.



**కరీంనగర్**


పేదలకు సన్న బియ్యం పంపిణీ..భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని - మిగతా3లో

# ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు



**ఖట్మాండూ :** ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖఠ్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శు క్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకు న్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండే వారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు



**న్యూఢిల్లీ:** రాజకీయాలు తనకు ఫుల్ టైం జాబ్ కాదు అని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తానొక సాధువును మాత్రమే అన్నారు. భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యక్తిగత అంశాలను ఆయన వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాద్యత అని, తమ పార్టీ తనకు ఆ బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. ప్రధాని సామర్థ్యం ఉన్న వ్యక్తి అని మద్దతు వస్తున్న నేపథ్యంలో ఆ ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదన్నారు. వ్యక్తిగతంగా తాను ఒక సాధువునన్నా రు. రాజకీయాల్లో ఎన్నాళ్లు ఉంటారన్న ప్రశ్నకు బదులిస్తూ.. దీనికి కూడా టైం ఫ్రేమ్ ఏమీ లేదన్నారు. రాజకీయం, మతం అంశాలను వివరిస్తూ.. మతాన్ని ఓ ప్రదేశానికి పరిమితి చేశారని, రాజకీయాలను కొంత మంది చేతుల్లోకి వదిలేశారని, ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతోందని సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తే, దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతాయని, అందరి మంచి కోసం రాజకీయం చేస్తే, దాని వల్ల సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. ఒకవేళ స్వప్రయోజనాల కోసం మతాన్ని వాడుకుంటే, అప్పుడు అది కొత్త సవాళ్లను సృష్టిస్తుందని, ఒకవేళ ఎవరైనా ఉన్నత ఆశయాలకు అంకితం అయితే, అప్పుడు ప్రగతి ద్వారాలు తెరుచుకుంటాయన్నారు. భారతీయ సంప్రదాయంలో మతానికి, స్వప్రయోజనానికి సంబంధం లేదన్నారు. భారతీయ తత్వ బోధనలో మతాన్ని స్వప్రయోజనాలతో లింక్ చేయలేదన్నారు. భారతీయ మతతత్వం రెండు అంశాలను బోధిస్తుందన్నారు. ప్రాపంచిక జీవనంలో ప్రగతితో పాటు ఆధ్యాత్మిక విముక్తి కల్పిస్తుందన్నారు. రెండు విధానాల్లోనూ సేవాభావం ఉందన్నారు. కానీ రాజకీయాలతో మాత్రం కేవలం సేవా శక్తిని చాటవచ్చు అని యోగి తెలిపారు. మతప రమైన వ్యక్తిగా ఉంటారా లేక రాజకీయవేత్తగా భావిస్తారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఒక పౌరుడిగా పనిచేస్తు న్నానని, తనకు తాను ప్రత్యేకమైన వ్యక్తిగా భావించకోవడం లేదన్నారు. ఒక పౌరుడిగా తనకు రాజ్యాంగ బాధ్యతలు ముందుంటా యన్నారు.

తనకు దేశమే ముఖ్యమన్నారు. దేశం సురక్షితంగా ఉంటే, అప్పుడు మతం సేఫ్‌గా ఉంటుందని, మతం భద్రంగా ఉంటే, అది సంక్షేమానికి దారి తీస్తుందని సీఎం యోగి వెల్లడించారు. వందేళ్ల వారసత్వానికి ప్రతీకగా నిలవాలనుకుం టున్నారా అని అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ.. పేరు కోసం పనిచేయడం లేదని, తాను చేసే పనులు గుర్తుండిపోవాల న్నారు. పేర్లతో ఐడెంటిటీ కాదు, పనితో ఐడెంటిటీ ఉండాలని ఆదిత్యనాథ్ తెలిపారు.

# కథువాలో కూంబింగ్ ఆపరేషన్.. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కథువాలో కూంబింగ్ ఆపరేషన్ జరుగుతున్నది. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నారు. ముగ్గురు మిలిటెంట్లు.. పంజతీర్థ-బరోటా ప్రాంతంలో దాక్కున్నట్లు తేలింది. దీంతో వారి కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఫైరింగ్ జరుగుతోంది. మార్చి 31వ తేదీన కథువాలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ తర్వాత ఇవాళ పలు భద్రతా దళాలు.. కథువా అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నది. మార్చి 23వ తేదీన అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఉన్న నర్సరీలో ముగ్గురు ఉగ్రవాదులు ఎదురుపడ్డారు. అయితే ఆ ముగ్గురూ పరారీ అయ్యారు. నాలుగు రోజుల తర్వాత కథువాలో ఉన్న సన్యాల్ బెల్ట్ వద్ద మళ్లీ ఎదురుపడ్డారు. దీంతో అక్కడ ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో నలుగురు పోలీసులతో పాటు మరో ముగ్గురు మృతిచెందారు. కథువా అడవుల్లో ఉన్న ఉగ్రవాదులు ఎప్పటికప్పుడు తమ లొకేషన్ మారుస్తూ పరారీ అవుతున్నారు. ఆర్మీ, పోలీసు, ఎన్‌ఎస్జీ, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ దళాలు ప్రస్తుతం కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. రుయి, జుథానా, ఘాటీ, సన్యాల్, బిల్లవార్ అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ జరుగుతున్నది.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 13 మంది మృతి




**బనస్కాంత:** గుజరాత్‌లోని బనస్కాంతలోని అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీసాలోని జీఐడీసీ ప్రాంతంలోని ఒక బాణసంచా కర్మాగారంలో మంగళవారం ఉదయం ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. బాయిలర్‌లో పేలుడు సంభవించడంతో మంటలు చెలరేగాయి. ఈ ?ప్రమాదంలో ప్రాథమికంగా ముగ్గురు మృతిచెందారని భావించారు. అయితే ఆ తరువాత మరో పది మృతదేహాలు లభించడంతో మృతుల సంఖ్య 13కి చేరింది. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఫ్యాక్టరీలోని మండే పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. రెస్క్యూ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రవీణ్ మాలి సహా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. పేలుడు కారణంగా భవనంలోని కొంత భాగం కూలిపోయిందని ప్రవీణ్ మాలి తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!



ఏప్రిల్ చివరి నాటికి భారతీయ జనతాపార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. రానున్న వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. అది ఈ నెల చివరినాటికి పూర్తవుతుందని సమాచారం. ఏప్రిల్ చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారింలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు ఠాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యనాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## భారత్?-చైనా అధ్యక్షులు అభినందనలు తెలుపుకున్న వేళ





**బీజింగ్:** గతంలో భారత్-చైనా అంటే ఒక యుద్ధ వాతవారణమే కనిపించేది. భారత్ తో పాకిస్తాన్ ఏ రకంగా కయ్యానికి కాలు దువ్వుతుందో ఆ రకంగానే ఉండేది చైనాతో కూడా. అయితే భారత్-చైనా సంబంధాలు ఇప్పుడు దాదాపు మెరుగైన స్థితిలోనే కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్ల నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఎక్కడా కనిపించకపోవడమే ఇందుకు ప్రధాన ఉదాహరణగా చెప్పొచ్చు. అయితే భారత్ తో స్నేహ హస్తం కోసం చైనా కొన్ని నెలల నుంచి ఎదురుచూస్తోంది. భారత్ తో కలిసి ఎలిఫెంట్ డ్రాగన్ డ్యాన్స్ చేయాలంటూ ఇప్పటికే చైనా చాలా సార్లు స్నేహ హస్తాన్ని ఇవ్వమని నేరుగానే అడిగేసింది. దీనికి భారత్ కూడా సానుకూలంగానే స్పందించింది. చైనాతో స్నేహ పూర్వకంగా కలిసి పని చేయడానికి తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని ప్రధాని మోదీ కూడా ఇటీవలే స్పష్టం చేశారు. ఇరు దేశాలది ఘనమైన చరిత్ర అని, ప్రపంచ జీడీపీలో ఇరు దేశాలది సగం వాట ఉందంటే భారత్-చైనాలు ఎంత బలమైన దేశాలో అర్థం చేసుకోవచ్చని కూడా ఆ సందర్భంలో మోదీ పేర్కొన్నారు. భారత్ చైనాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇరు దేశాల అధ్యక్షుడు మంగళవారం అభినందనలు తెలుపుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడారు. ఈ క్రమంలోనే ఇరు దేశాల అధ్యక్షులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఇరు దేశాలు మరింత స్నేహ పూర్తకంగా కలిసి పని చేయాలని, భారత్ చైనాల బంధం ఎలిఫెంట్ డ్రాగన్ టాంగో రూపంలో ఉండాలని ఈ సందర్భంగా జిన్ పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల సంబంధాలు శాంతియుతంగా, స్నేహపూర్వకంగా మారడానికి మార్గాలను కనుగొనాలని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కమ్యూనికేషన్ తదితర వాటిల్లో మరింతగా పెంచుకోవాలని జిన్‌పింగ్ సూచించారు. సరిహద్దు ప్రాంతాలలో శాంతిని కాపాడడంలో భారత్‌తో కలిసి పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నానని అన్నారు

## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

**ఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లును రేపు(బుధవారం) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన తరుణంలో బీజేపీ ఎంపీలకు విప్ జారీ చేసింది ఆ పార్టీ అధిష్టానం. రేపు తప్పనిసరిగి బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ చేసింది. అయితే ఈ బిల్లును ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు. బుధవారం మధ్యాహ్నం గం. 12.15 ని.లకు వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో చర్చ ప్రారంభం కానుంది. దీనిపై ఎనిమిది గంటలపాటు చర్చ జరపనున్నారు ఎంపీలు. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు ఉన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీలంతా లోక్ సభకు హాజరుకావాలని విప్ జారీ చేశారు. బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది. బిల్లును ప్రవేశపెట్టడంపై రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడి చర్చించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే సూచనప్రాయంగా తెలిపింది. ముస్లింల ప్రయోజనాలకు భంగకరంగా ఉన్న ఈ బిల్లు చట్ట విరుద్ధమని ప్రతిపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. పలు సవరణలతో పార్లమెంట్ సంయుక్త కమిటీ ఆమోదం పొందిన బిల్లుకు వ్యతిరేకంగా పలు ముస్లిం సంస్థలు ర్యాలీలు సైతం చేపట్టాయి.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి



పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల మందితో.. రజతోత్సవ సభ

ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహా సభను నిర్వహిస్తామని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులకే బీఆర్ఎస్ బాస్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**154 ఎకరాల్లో సభా ప్రాంగణం**

తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే.. ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత. కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు. ఇందులో 154 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ ప్రాంగణం ఉండనుంది. అంతేకాదు పార్కింగ్ కోసం ఏకంగా 1,059 ఎకరాలు కేటాయించనున్నారు. 50 వేల వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రంలోని సెంటిమెంట్‌గా ఉంటున్న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఈనెల 7న నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎలుకతుర్తిలో సభా స్థలాన్ని పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సభా వేదిక కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను కేసీఆర్ ఎండగట్టనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణుల్లో కొండంత ఆత్మవిశ్వాసం నింపనున్నారు గులాబీ బాస్.

# సన్నబియ్యంపై క్రెడిట్ వార్



హైదరాబాద్ : తెలంగాణలో పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంపై రాజకీయ వివాదం రేగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా హుజూర్‌నగర్‌లో ప్రారంభించారు. 'పేదలు కూడా శ్రీమంతుల్లా సన్న బియ్యం తినాలనే ఆలోచనతో ఈ పథకం తెచ్చామని' ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రేషన్ షాపుల విధానం, బియ్యం సరఫరా పథకాలు మొదలయ్యాయని, గతంలో సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి) రూ.90 పైసలకే కిలో బియ్యం ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్‌లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీన్ని కొనసాగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్.. శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ కంటే ముందు కాంగ్రెస్ సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి పేదలకు రూపాయి 90 పైసలకే కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించారన్నారు సీఎం రేవంత్. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ఈ పథకాన్ని కొనసాగించారని తెలిపారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం తెచ్చామని సీఎం రేవంత్ తెలిపారు. సోనియాగాంధీ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారని కామెంట్ చేశారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు భరిస్తోంది కేంద్రమే అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఒక్కో కిలోకు రూ.40లు కేంద్రం చెల్లిస్తోందన్నారు. సన్న బియ్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం 10 మాత్రమేనన్నారు. రేషన్ షాపుల్లో కనీసం మోదీ ఫోటో కూడా పెట్టడం లేదన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది.. రాష్ట్రం ఎంత ఇస్తోందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.పేదలకు బియ్యం పంపిణీ సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయని కాంగ్రెస్ చెబుతుంటే.. ఈ పథకం అమలు కోసం కేంద్రమే ఎక్కువ ఖర్చు చేస్తోందని బీజేపీ అప్పుడే కౌంటర్ ఇవ్వడం స్టార్ట్ చేసింది. దీంతో రాబోయే రోజుల్లో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మరింతగా మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉందనే చర్చ మొదలైంది.సోనియా గాంధీఆహార భద్రతా చట్టం కోసం చేసిన కృషిని కూడా ఆయన కొనియాడారు.అయితే, ఈ పథకం క్రెడిట్‌ను కాంగ్రెస్ తీసుకోవాలని చూస్తుండగా, బీజేపీ దీనికి కౌంటర్ ఇచ్చింది. కేంద్రమంత్రి బండి సంజయ్ 'సన్న బియ్యం పథకంలో ఎక్కువ ఖర్చు కేంద్రమే భరిస్తోంది. కిలోకు రూ.40 కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర భారం కేవలం రూ.10 మాత్రమే' అని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో ప్రధాని మోదీఫోటో కూడా పెట్టడం లేదని, పేదల కోసం కేంద్రం చేస్తున్న ఖర్చును ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ వాదనతో బీజేపీ పథకంలో తమ వాటా ఎక్కువగా ఉందని నొక్కి చెబుతోంది. కాంగ్రెస్ మాత్రం, బియ్యం పంపిణీ నుంచి సన్న బియ్యం వరకు అన్ని పథకాలు తమ హయాంలోనే మొదలయ్యాయని, పేదల ఆకలి తీర్చడం తమ లక్ష్యమని చెబుతోంది. దీంతో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత రాజకీయ రంగు పులుముకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.మంగళవారం నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. వానాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన ప్రభుత్వం, అందులో సగం బియ్యాన్ని జిల్లా గోదాములకు తరలించింది. ఏప్రిల్ కోటా కోసం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరఫరా ఇప్పటికే మొదలైంది.

## ఇంకా ఉంది...

-మొదటిపేజీ తరువాయి

గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట.ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట.నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాతవర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం.మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్.

ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో క్రైమ్..

## కలకలం రేపిన గ్యాంగ్ వార్

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు, పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు బిమారడంలేదు. తాజాగా తెలంగాణ లోని వికారాబాద్ జిల్లా పరిగిలో గ్యాంగ్ వార్ కలకలం రేపింది. పోలీసు స్టేషన్‌కు కూత వేటు దూరంలో యువకులు రచ్చ రచ్చ చేశారు. ఓ ఛాయ్ హోటల్లో ఒకరిపై ఒకరు కూల్ డ్రింక్స్ బాటిళ్లు విసురుకున్నారు. బూతులతో తిట్టుకుంటూ పెద్దగా అరుస్తూ గోల గోల చేశారు. యువకుల హంగామాతో చుట్టుపక్కల కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. వారి మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఓ గొడవ గురించి మాట్లాడుకునేందుకు హోటల్ వద్దకు వెళ్ళి రచ్చ రచ్చ చేశారు. మాట్లాడేందుకు పిలిచి తమపై దాడి చేశారని ఓ వర్గానికి చెందిన యువకులు ఆరోపించారు. పోలీసులు కూడా వారికే సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. యువకుల వీరంగమంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మరో ఘటన ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా, కమలాపురం పట్టణంలో యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ముగ్గురు యువకులపై సల్మాన్ అనే యువకుడు కత్తితో దాడి చేసాడు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మోటర్ బైక్ స్పీడ్‌గా నడుపు తున్నాడని సల్మాన్‌ను సోహెల్, రియాజ్, షా బాజ్‌లు మందలించారు. తనకే నీతులు చెబుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సల్మాన్ కత్తితో వారిపై దాడి చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హెచ్‌సీయూ భూముల వివాదం..

## మంత్రులతో సీఎం రేవంత్ అత్యవసర భేటీ

-మొదటిపేజీ తరువాయి

రద్దు చేసింది. ఈ రద్దుపై ఐఎంజీ కోర్టును ఆశ్రయించింది. 21 ఏళ్ల పాటు జరిగిన న్యాయపోరాటం త ర్వాత ఆ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ భూములను ప్రభుత్వం టీజీఐఐసీకు కేటాయించింది. ఆ భూ ములను అభివృద్ధి చేసి పరిశ్రమలకు విక్రయించాల ని టీజీఐఐసీ నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఆ భూములు హెచ్‌సీయూవి అంటూ విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో వివాదం మొదలైంది.

## తెలంగాణ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాలు అందరికీ తెలిసిందే. ఓయూ కేంద్రంగా ఏళ్లతరబడి విద్యార్థులు చేసిన నిరసనలు ,ఆందోళనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఘటనలు తెలిసిందే. అంతెందుకు తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటూ అప్పట్లో చేసిన ప్రకటనతో ఓయూ ఒక్కసారిగా భగ్గుమంది. ఆ మంటలు ఏకంగా కేంద్ర నిర్ణయాన్ని పునరాలోలించే పరిస్దితికి తీసుకెళ్లింది. తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని పరిస్దితికి తీసుకొచ్చింది ఓయూలోని ఆందోళనలు, నిరసనలు అంతలా చరిత్ర సృష్టించాయి. విద్యార్ధి ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఓయూలో ఇప్పుడు నిరసనలు,ఆందోళనలు చేయొద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడంపై ఇప్పటికే విద్యార్ధి సంఘాలు భగ్గుమంటూ, ప్రతీ రోజూ నిరసనలు చేస్తుంటే.. తాజాగా మావోయిస్టు పార్టీ తీవ్రంగా స్పందించింది. ఓయూలో నిర్బంద ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. పాలకుల విధానాల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈరోజు విడుదల చేసిన లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది.నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించింది మావోయిస్టు పార్టీ. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజిస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేదాజ్ఞలు విధించారని ఆరోపించింది. ఓయూలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తు ను నాశనం చేస్తాయని పేర్కొంది.విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పోరేట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది.

## సంపాదకీయం

# కులదురహంకారానికి సమిధలు

మహిళలపై జరుగుతోన్న హింస ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఎత్తున సాగుతోన్న మానవ హక్కుల ఉల్లంఘన అంటోంది ఐక్యరాజ్య సమితి. ప్రతి పదకొండు నిమిషాలకు ఓ మహిళ లేదా బాలిక మరణం ఆమె సన్నిహితుల చేతుల్లోనే జరుగుతోం దంటున్నాయి ఐరాస నివేదికలు. మహిళలపై అనేక రూపాల్లో జరిగే హింసలో అంతగా చర్చకు రానిది మాతృత్వ హింస. భారతదేశంలో అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకర స్థాయికి పెరిగాయి. దీనివల్ల గౌరవప్రదమైన మాతృత్వ హక్కు ప్రమాదంలో పడుతున్నది.మద్రాసు ఐఐటి జరిపిన ఒక పరిశోధన ప్రకారం ప్రయివేటు ఆస్పత్రులలో సిజేరియన్ ప్రసవాలు 40.9శాతం నుండి 47.4 శాతానికి 6.5శాతం పెరిగాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం అసోం,ఒడిశా,తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ప్రయివేటు ఆసుపత్రులలో ఇవి 70శాతాన్ని మించిపోయాయి.సిజేరియన్ ప్రాణ రక్షక చికిత్స.కానీ అనవసరపు సిజేరియన్ వల్ల తల్లీబిడ్డలకు పలు సమస్యలు ఎదురవు తాయి.రక్తం కోల్పో వడం,ఇన్‌ఫెక్షన్, కోలుకోవ డానికి ఎక్కువ రోజులు పట్టడం,బిడ్డలకు పాలివ్వడంలో ఆలస్యం, తర్వాత గర్భధారణలో సమస్యలు వంటివి.ప్రతి వైద్యశాలలో గతేడాది సిజేరియన్ ప్రసవాల శాతాన్ని నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్న నిబంధన విధిస్తే ఈ అంశంపై గర్భవతి విజ్ఞతతో కూడిన నిర్ణయం తీసుకొనే అవకాశం కలుగుతుంది. అయితే మహిళలపై భౌతికంగానే కాదు ఆన్‌లైన్‌లోనూ వేధింపులు పెరుగుతున్నాయి. కట్టూ, బొట్టూ, నడత అన్నింటినీ జడ్జ్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు.ఈ తరహా వేధింపులు స్త్రీలను మానసికంగా కుంగదీస్తూ, కొన్నిసార్లు చావు అంచుల వరకూ తీసుకెళ్తున్నాయి.కృత్రిమ మేధస్సు (ఎఐ)ను కూడా మహిళలను వేధించేందుకు దుర్వినియోగం చేస్తున్నారు.ఇందుకు డీప్‌ఫేక్ ట్రెండ్ ఒక ఉదాహరణ. నగ చిత్రాలతో వేధింపులు ఎక్కువ కావటం వల్ల మహిళలు, ముఖ్యంగా బాలికలు, ఆత్మహత్య చేసుకుంటున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. భారతదేశంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆర్థిక నేరాలతో పాటు నగచిత్ర వేధింపులపై కూడా మరింత దృష్టి పెట్టాలి. సోషల్ మీడియాను ఒక సాధనంగా వాడుకుంటూ మహిళలను రాజకీయాల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండటంతో,ట్రోలర్లు ధైర్యంగా ఎలాపడితే అలా రాస్తున్నారు.మహిళల గురించి రాసేప్పుడు ఈ ధైర్యం ఇంకా ఎక్కువ ప్రదర్శిస్తున్నారు.తరతరాలుగా ముదిరిపోయిన పురుషాధిక్యతా ధోరణే ఇందుకు కారణం.ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకపోతే మహిళలు ప్రజా క్షేత్రంలోకి,పరిపాలనా రంగంలోకి రావడానికి వెనుకాడతారు.దీనికి అడ్డుకట్ట పడాలంటే ట్రోలర్స్,ఫేక్ ఖాతాదారుల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిం చాలి. కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో యువత తమ జీవిత భాగస్వామిని స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే హక్కును హరించారు. కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లవ్ జిహాద్ పేరిట మతాంతర వివాహాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశంలో,మన రాష్ట్రంలో కూడా కులదురహంకార హత్యలు పెరిగాయి. కుల,మత ఉన్మాదాలు వ్యాప్తి చెందుతున్నాయి. స్త్రీలపై లైంగికదాడులు,హింస పెరుగుతున్నాయి. దాంతో ఆడపిల్లల చదువుకు,ఉపాధికి ఆటంకాలు వస్తున్నాయి. యునెస్కో ప్రకారం ఆడపిల్లలు చదువును మానేయడానికి ముఖ్యమైన కారణం హింస అని చెప్పింది.ఆడపిల్లలు చదువుకోవడానికి మంచి విద్యావ్యవస్థ,భద్రత అవసరం. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగికదాడులూ, అమానుషాలూ, దాడులూ, దౌర్జన్యాలూ ప్రతి ఒక్కరి మనసునూ కదిలించేలా ఉన్నాయి.కారణాలు కాలాలు, ప్రాంతాలు పాత్రలు వేరైనా ఈ దారుణ దృశ్యాలన్నింటిలోను బాలికలు,మహిళలే సమిధలు కావడం విషాదం. పురుష దురహంకారము, కుల క్రౌర్యమూ వేయి చేతులు చాచి అమాయక మహిళలను బలితీసు కోవడం నాగరిక సమాజం సిగ్గుతో తలదించు కోవాల్సిన చర్య. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఖండనలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం బాధ్యతారా హిత్యానికి, రాజకీయ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. అపురూపంగా చూసుకోవా ల్సిన ఆడపిల్లలు, మహిళల ప్రాణాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, పురుషాహంకా రానికి, కుల దురహంకారానికి గాల్లో దీపాల్లా కొండెక్కిపోతున్నాయి.సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుచుకుతినే లోకుల మధ్య ఒంటరైంది మాత్రం ఒక మహిళే. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న యువతకు ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే కష్టనష్టాలు, చేదు అనుభవాలు ఎన్నెన్నో?! తక్కువ కులాల వారిని పెళ్లాడిన అమ్మాయిలకు మన రాష్ట్రంలో నూ ఈ భూమ్మీద నూకలు చెల్లిపోతున్నాయి. కని,పెంచి, పెద్దచేసిన అమ్మానాన్నలే కుటుంబ గౌరవం పేరిట ప్రాణాలు హరించడం కలవరపెడుతోంది. సామాజిక అసహనం ఇప్పటికే మన రాష్ట్రంలో ఎంతలా విభ్రాంతి కలిగించే స్థాయిలో వుందో తెలుస్తోంది. ఇక్కడ కూడా మొదటగా బలవుతోంది మహిళలే. పరువు పేరిట కుల దురహంకారంతో మహిళలను మట్టి చేసే సంస్కృతి ఉత్తరాదికే పరిమితమని ఎవరైనా భావిస్తుంటే ఈ దారుణ ఉదంతాలు వారికి కనువిప్పు కల్గించాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో పరువుహత్యలపై జరిగే క్రతువును ఖండించ డానికి ప్రజాప్రతినిధులు సైతం ముందుకు రారు. ఓట్లకోసం చూసీ చూడనట్టు నటిస్తుంటారు. మన రాష్ట్రంలో ఈ విషయంలో ఏవైనా భిన్న పరిస్థితులున్నాయా? అని ప్రశ్నించుకుంటే ఒళ్లు గగుర్పొడిచే సమాధానమే లభి స్తుంది. మహిళా సంఘాలు,అభ్యుదయకాముక శక్తులు అరచిగీపెట్టినా,పార్లమెంటులో చర్చ లేవదీసినా ప్రయోజనం స్వల్పం. వామపక్షాలు మరీ ముఖ్యంగా సీపీఐ(ఎం) మినహా మరెవరూ ఈ సమస్య పరిష్కారానికి, చర్చకు,చట్టరూపకల్పనకు కదలడం లేదు.గొంతు విప్పడం లేదు. ప్రస్తుతం కుల రాజకీయాలు క్రియాశీలమౌతున్న మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు పెరిగిపోతున్నాయి. కులాంతర వివాహాలకు యువతీ యువకులు ముందుకు రావడం సంతోషకరం. అయితే అలాంటి పెళ్లిళ్లు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా నిలదొక్కుకోవాలంటే దళితులు, ఇతర కిందికులాల ఆర్థిక స్థితిలోనూ మార్పు రావాలి. ప్రభుత్వాలు ఇందుకు పూనుకోవాలి. పూనుకొనేలా చేసే ఉద్యమాలు రావాలి. కులదురహంకారంతో జరిగే హత్యలను అరికట్టడంపై మన ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించాలి. సెక్సువల్ అఫన్సివ్ యాక్ట్-2012, క్రిమినల్ లా అమెండ్ మెంట్ యాక్ట్-2013,నిర్భయ చట్టం-2013,పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013, లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ చట్టం-2012, బాల్య వివాహ నిరోధక చట్టం-2006, ఇలా ఎన్నో చట్టాలు.అయితే ఇవన్నీ ప్రభావవంతంగా పనిచేస్తున్నాయా? రాజ్యాంగం మత విశ్వాసాల ఆధారంగానే స్త్రీలకు పర్సనల్ లా హక్కులు కల్పించింది. పితృస్వామ్యం,మతం,ఆచార వ్యవహారాలు, సంస్కృతి రూపంలో మహిళల పట్ల అమలవుతున్న వివక్షను కాదని స్త్రీలకు సమానత్వ హక్కులను కల్పించలేకపోయింది.వీటన్నిటికీ లోబడే చట్టాల రూపకల్పన జరుగు తోంది.అందుకనే గృహహింస నుండి రక్షణ చట్టం మొదలు నిర్భయా చట్టం దాకా ఎన్ని చట్టాలు చేసినా వివక్షను తొలగించలేక పోతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంక్షేమ పథకాల నుండి బేటీ పడావ్-బేటీ బచావ్ దాకా చట్టాల,పథకాల అమలులో ఎంతవరకు చిత్త శుద్ధి ఉన్నది, ఇవన్నీ మహిళలకు అందుబాటులో ఉన్నాయా? అన్నది కూడా ప్రశ్నార్థకమే.

# నిస్వార్థ సేవకు ప్రతీక



పోలీసు పతాక దినోత్సవం పోలీసుల త్యాగాలను స్మరించుకోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన రోజు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో, ప్రజలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ క్రమంలో వారు అనేక సార్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతుంటారు. పోలీసు పతాక దినోత్సవం వారి ధైర్యసాహసాలకు, నిస్వార్థ సేవకు గుర్తుగా నిలుస్తుంది. నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్ర మించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్గాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ, పీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ 'జనార్ధన్' ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో 'వార్' కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది. ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి, బట్టపెల్లి - పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్, ప్రకాశ్, రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు, కొండపల్లి జగన్నాథ రావు, పెద్దనవేని రాయమల్లు, రాగయ్య, బసవరాజు అంజయ్య, మహేశ్, ఉమాపతిరావు రామడుగు జనార్ధన్రా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకర్, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావు, బొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్య, మూల జగన్, పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు, ముదాం ఆది రెడ్డి, మరియు సారంగాపూర్ మండల వాస్తవ్యు లైన గంగాధర సుధాకర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ్డి, మడిగెల మాధవ రెడ్డి, వేల దేవరావు, అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్య, రామడుగు నర్సింగరావు, చంద్రశేఖర్రావు, బాలె చిరంజీవి, సబ్బ నర్సయ్య, నూతులు రాఘవరెడ్డి, పడిగల మాధవరెడ్డి, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.

# రుతువులు పూర్వాపరాలు



వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి భారతా వనిలో సంవత్సరమును ఆరు ఋతువులుగా విభజించారు. రెండేసి నెలల చొప్పున వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం అని సంవత్సరకాలాన్ని ఆరు ఋతువులుగా విభజించారు. నిజానికి వేద వ్మాయంలో ప్రాచీనమైన ఋగ్వేదంలో ఆరు ఋతువుల ప్రస్తావన లేదు. ఋగ్వేదంలోని పదవ మండలం లోని పురుష సూక్తంలో ఋతువుల పేర్లు కనిపించే ఈ శ్లోకం చూడండి: "యత్ పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత, వసంతో అస్యాసీద్ ఆజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ హవి" (ఋగ్వేదం10.90.6). పురుషుడే హవిస్సుగా దేవతలు చేసే సమస్త సృష్టి అనే యజ్ఞంలో వసంతం ఆజ్యం అయితే, గ్రీష్మం ఇంధనం, శరత్తు హవి. వసంతం, గ్రీష్మం, శరత్తు ఈ మూడు ఋతువుల పేర్లు తప్ప ఋగ్వేదంలో ఇతర ఋతువుల ప్రస్తావన కనిపించదు. కృష్ణ యజుర్వేదంలో కనిపించే ఈ కింది శ్లోకంలో పంచభూతాలవలే సంవత్సరంలో ఋతువులు కూడా అయిదు అన్న వివరణ కనిపిస్తుంది. "పంచ వా ఋతవః సంవత్సరస్ ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠంతి" (యజుర్వేద 7.3.8). కృష్ణ యజుర్వేదానికే సంబంధించిన తైత్తిరీయ బ్రాహ్మణంలో అయిదు ఋతువుల వివరాలతో సంవత్సరాన్ని పక్షితో పోల్చుతూ చేసిన ఈ అందమైన వర్ణన ఉంది: "తస్య తే వసంతః శిరఃబీ గ్రీష్మో దక్షిణః పక్షః ? వర్షాః పుచ్ఛంబీ శరద్ ఉత్తరః పక్షఃబీ హేమంతో మధ్యం"? (తై. బ్రా. 3.10.4.1). సంవత్సర మనే పక్షికి వసంతం శిరస్సు అయితే, గ్రీష్మం కుడి రెక్కబీ వర్షం తోకబీ శరత్తు ఎడమ రెక్కబీ హేమంతం మధ్యభాగం. అంటే, ఋగ్వేదలోని మూడు ఋతువులకు వర్ష ఋతువు, హేమంత ఋతువు ఈ కాలానికి జత చేయ బడ్డాయి. ఆరు ఋతువుల ప్రస్తావన మనకు తెలిసినంత వరకూ తైత్తిరీయ సంహితంలో (తైత్తిరీయ సంహితం, తైత్తిరీయ బ్రాహ్మణం తరువాతి కాలంలో వెలువడింది) మొదటి సారి కనిపిస్తుంది. "మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదా వృతూ సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ" (తైత్తిరీయ సంహత 4-4-11). మధు మాధవ మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు, ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు. మనం ఇప్పుడు చెప్పుకొనే చైత్రం, వైశాఖం అన్న 12 మాసాల పేర్లు అప్పటికింకా ప్రాచుర్యంలోకి రాలేదు. వాటికి మారుగా, మధు, మాధవ, శుక్ర, శుచి, ఇషము, ఊర్జ, సహ, సహస్య, తప, తపస్య అన్న పేర్లు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాడే చైత్రం, వైశాఖం అన్న పేర్లు నక్షత్రాలకు సంబంధించినవి. నక్షత్రాల ఆధారంగా చంద్రుని గమనాన్ని పరిశీలిస్తే చంద్రుడు ఒక నక్షత్ర కూటమి నుండి బయలు దేరి మళ్ళీ అదే నక్షత్ర కూటమిని చేరుకోవ డానికి దాదాపు 27రోజులు పడుతుందని తెలుస్తుంది. దీన్ని నాక్షత్రిక మాసం అంటారు. ఈ 27 రోజుల్లో చంద్రుడు దాటే ఒక్కొక్క నక్షత్ర కూటమికి ఒక్కో పేరు చొప్పున అశ్వని, భరణి మొదలైన 27 నక్షత్రాల పేర్లు ఏర్పాటు చేసారు. ఆపైన, ప్రతి మాసంలో నిండు పున్నమ నాడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రపు వృద్ధి రూపమే ఆ మాసానికి పేరుగా ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ రకంగా చిత్త నక్షత్రంలో పౌర్ణమి వస్తే ఆ మాసం చైత్ర మాసంగా, అలాగే, విశాఖ నక్షత్రంలో పౌర్ణమి వస్తే వైశాఖంగా పిలువ బడింది. ఇదే విధంగా సూర్యునికి సంబంధించిన సంవత్సర కాలాన్ని 27 భాగాలుగా విభజన చేసి వాటిని కార్తెలు అని అన్నారు. ఒక్కో నక్షత్ర కూటమిలో సూర్యుడు దాదాపు 2 వారాల పాటు ఉంటాడు కాబట్టి ఒక్కో కార్తె సుమారుగా 13 రోజులు ఉంటుంది. అశ్వని కార్తె మొదలు రేవతీ కార్తె వరకూ సాగే ఈ కార్తెల విభజన వ్యవసాయ దారులకు చాలా ఉపయోగకరం. భారత దేశంలో ఆచరణలో ఉన్నవి ఆరు ఋతువులు. వసంత ఋతువు: చైత్రం, వైశాఖం సుమారు 20-30 డిగ్రీల ఉష్ణోగ్రతబీ చెట్లు చిగురించి పూవులు పూ స్తాయి. వివాహాల కాలం ,ఉగాది, శ్రీరామ నవమి, వైశాఖి, హనుమజ్జయంతిబీ గ్రీష్మ ఋతువు: జ్యేష్టం, ఆషాఢం బాగా వేడిగా ఉండి 40 డిగ్రీల ఉష్ణోగ్రత, ఎండలు మెండుగా ఉంటాయి. వట పూర్ణిమ, రధాయాత్ర, గురు పూర్ణిమబీ వర్ష ఋతువు: శ్రావణం, భాద్రపదం చాలా వేడిగా ఉండి అత్యధిక తేమ కలిగి భారీ వర్షాలు కురుస్తాయి. రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి,వినాయక చవితి, ???. శరదృతువు: ఆశ్వయుజం, కార్తీకం. తక్కువ ఉష్ణోగ్రత, దసరా నవరాత్రి, విజయ దశమి, దీపావళి, శరద్ పూర్ణిమ బిహు, కార్తీక పౌర్ణమిబీ హేమంత ఋతువు: మార్గశిరం, పుష్యం. చాలా తక్కువ ఉష్ణోగ్రతలు (20-25) మంచు కురిసి, చల్లగా నుండు కాలము. పంటలు కోతల కాలం. భోగి, సంక్రాంతి, కనుమబీ శిశిర ఋతువు: మాఘం, ఫాల్గుణం, బాగా చల్లని ఉష్ణోగ్రతలు, 10 డిగ్రీల కంటె తక్కువ, ఆకురాల్చు కాలం, ఉగాది, వసంత పంచమి, రథసప్తమి/మకర సంక్రాంతి, శివరాత్రి, హోళీ... భారతీయ పురాణాలలో, శరదృతువు సరస్వతి దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించ బడుతుంది, దీనిని "శరదృతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. అలంకార శాస్త్రం నిర్దేశించిన అష్టాదశ వర్ణనల్లో ఋతు వర్ణన ప్రధానమైనది కాబట్టి మన తెలుగు కావ్యాలలో కూడా సాంప్రదాయికంగా ఈ ఆరు ఋతువుల వర్ణనే కనిపిస్తుంది.

# రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**నిజాంపేట,ఏప్రిల్1(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంజాన్ పర్వదినాన జరిగిన దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సంఘటన గద్వాల్ జిల్లాలో కేటి దొడ్డి మండలం ఇర్కుచెడు గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దళితులు బహుజనులు కలసి స్టాండ్ నిర్మాణం చేసి విగ్రహం ఏర్పాటు ప్రయత్నంలో అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారు అంబేద్కర్ విగ్రహం పెట్టొదని దాని వల్ల మాకు ఇబ్బంది అవుతుందని ఘర్షణకు దిగారు. ఘర్షణలో భాగంగా కొంతమంది దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు, మంటలు ఆర్పే క్రమంలో విగ్రహంతో పాటు ఎస్ఐకి కూడా నిప్పు అంటుకుంది.భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని




తగలబెట్టడం దురదృష్టకరమని దళిత ప్రజా సంఘాలు మండిపడ్డాయి.ఇట్టి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్,ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు జనగామ స్వామి, డొక్కరామస్వామి, కాకి బాలరాజ్,బ్యాగరి రాజు, గుడ్ల బాబు, కొమ్మాటఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆహారం కోసమే సన్నబియ్యం..

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రజలకు మంచి ఆహారం ఇవ్వాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పథకాన్ని చేపట్టిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు అన్నారు. ఆయన మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేద ప్రజల కోసమే ఆలోచన చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని కైలా శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్లరాజు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనె శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అశోక్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కారంగుల శకుంతల రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కన్నయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని శంకర్, కాకర్ల శేఖర్,కిరణ్, సత్యం, పిప్పిరి చందు,నర్సింగ్, బట్టు లక్ష్మి శోభ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఏప్రిల్1(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన అతికం స్వామి గౌడ్,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఆయన సన్నిహితుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్,సీనియర్ నాయకులు జెల్లా దుబ్బరాజాగౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి,అంజాగౌడ్,పర్శా గౌడ్,రాజు,ఫిరోజ్, శంకర్, బాలరాజు,రాజాగౌడ్,రామా గౌడ్,కర్రే బాలయ్య,స్వామి,చంద్ర గౌడ్ కేశాల లక్ష్మణ్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ మూడోసారి చైర్మన్ గా దేమె యాదగిరి







**రామాయంపేట,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట 2025-2026 సంవత్సరానికి అధ్యక్షుడిగా మూడవసారి దేమే యాదగిరి, కార్యదర్శిగా తిరుపతి,కోశాధికారిగా జిపి స్వామి,లను పివిపి చారి మాజీ గవర్నర్ సమక్షంలో స్థానిక మెహర్ సాయి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లైన్స్ క్లబ్ సేవలను విస్తృత పరిచి గ్రామాలలో చక్కటి కార్యక్రమాలు చేపడతామని మొక్కల పంపకం,నీటి సంరక్షణ, అవయవదానం,ఉచిత కంటి,దంత వైద్య ఆరోగ్య శిబిరాలు విరివిగా నిర్వహిస్తామని స్కూల్ లలో విద్యార్థులకు వ్యాస రచన,కెపాసిటీ బిల్డింగ్ గురించి సమావేశాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.తమను ఎన్నుకున్నందుకు రీజియనల్ చైర్మన సంజయ్ గుప్తా,జోన్ చైర్ పర్సన్ సుఖేందర్, ఏరియా కో-ఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి,డిసీలు లక్ష్మణ్ యాదవ్,కైలాసం,దారం రమేష్,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించేది ఎప్పుడు.?




**నిజాంపేట,ఏప్రిల్1(సూర్యరేఖ)** నిజాలను నిర్భయంగా రాసి గ్రామాల ప్రజల సమస్యలను వెలుగు తీసుకొస్తున్నటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సాయ సహకారాలు అందలేదని నిజాంపేట మండల జర్నలిస్టులు వాపోతున్నారు.నూతన మండలం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు లేక డబుల్ బెడ్రూంలో అందించకపోవడంలో ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల వైపల్యమే కారణం కావచ్చు అంటున్నారు.వేరే మండలాలలో అర్హులైన జర్నలిస్టులకు ఖాళీ స్థలం,డబల్ బెడ్రూం ఇళ్లను అందజేయడం జరిగింది.కానీ నిజాంపేటలో జర్నలిస్టుల కొరకు స్థలం హద్దు బంద్ చేయడం జరిగిన ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది.గత ప్రభుత్వంలో మాట ఇచ్చి మాట తప్పడం జరిగింది.ఇప్పుడు ఉన్న స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,ప్రభుత్వ అధికారులు స్పందించి అర్హులైన వారికి ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతున్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫిక్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం..**



**రామంతపూర్,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశం మేరకు రామంతాపూర్ డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్ కాలనీలో రామంతాపూర్ డివిజన్ అద్యక్షులు ఎండీ రఫీక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఉచితంగా ప్రభుత్వ రేషన్ షాపులో సన్నబియ్యం సరఫరా చేశారు.ఈ సందర్భంగా ఎండి రఫీక్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సన్నబియ్యం పథకం రాష్ట్రంలో ప్రారంభించారని పేర్కొన్నారు.రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పేరు నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ. తోఫిక్,నామ్ రాజిరెడ్డి,రుద్రాల నరసింహ,పూస సత్తయ్య,బొక్క సురేష్,సందీప్,భాస్కర్,ముత్యాల జంగయ్య,శాగా శ్రీధర్,జిల్లు,గొలుసుల స్వామీ,పూస బాలరాజు గాయత్రి గౌడ్,మంగ శోభ,సతీష్ గౌడ్, మొహమ్మద్ షకీల్,అరున్ సాయి,మహమ్మద్ మతిన్,నాగ మల్లయ్య,కాసింగౌడ్,శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల్ భారత్ నగర్ లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ,రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,లింగంపల్లి రామకృష్ణ,బజార్ జగన్నాథ్ గౌడ్,దేవి రెడ్డి,పాశికంటి నాగరాజ్,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఈగ శంకర్,గొర్రె మహేష్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్,పూజారి హనుమంతు, మహంకాళి రాజు,రామ్ రెడ్డి,ప్రేమ్, సుఖ జీవన్, బొడిగ మల్లేష్,బకరం అరుణ్,బజార్ నవీన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, హరిబాబు,కావాలి రామ్, రంగుల శేఖర్,బచ్చురాం పాల్గొన్నారు.

# ఉప్పల్ కురుమ సంఘం నాయకుల అయ్యాలం బీరప్ప స్వామి విహారయాత్ర





**ఉప్పల్,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమల కుల దేవుడు బీరప్ప స్వామి పుట్టిన ఊరు అయ్యలం, గానుగాపూర్ దత్తాత్రేయ స్వామిని దర్శించుటకు ఉప్పల్ కురుమ సంఘం కమిటీ నాయకులు మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ఉప్పల్ బీరప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక బస్సులో బయలుదేరారు. అయ్యలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఉప్పల్ లో నిర్మించే కురుమ భవన్ త్వరలో బ్రహ్మాండంగా పూర్తికావాలని, కురుమలందరూ సుఖశాంతులతో అస్టైశ్వర్యాలతో ధన ధాన్యాలతో సుఖశాంతులతో జీవించాలని కురుమలు ఐక్యంగా ఉండాలని రాజ్యాధికారం పొందాలని ఆ దేవదేవుడిని శ్రీ బీరప్ప స్వామి వారిని శ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి వారిని కోరుకున్నారు. ఈ విహారయాత్రలో రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ,ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,వెలుగు గుట్ట దేవాలయం చైర్మన్ జన్నీ రఘు కురుమ,జోన్ సంయుక్త కార్యదర్శి కొంద్ర హనుమంతు కురుమ,బట్కేరు బీరప్ప కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందాం వెంకటేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాదారు గొరిగే ఐలయ్య కురుమ, కోశాధికారి సాగ పెంటయ్య కురుమ, గొరిగే చిన్న నరసింహ కురుమ,మోటే నరసింహ కురుమ, మేకల జ్ఞానేశ్వర్ కురుమ, ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ,యూత్ ప్రెసిడెంట్ గొరిగే ఐలేష్ కురుమ,కర్రే రాజు కురుమ,కౌశిక సత్యనారాయణ కురుమ,సోమ బాలకృష్ణ కురుమ,షాగా లక్ష్మణ్ కురుమ,కరికే మహేష్ కురుమ,కేఎంకే,కరకే నాగరాజు కురుమ,బర్ల బాలరాజ్ కురుమ,బండ సురేష్ కురుమ,గొరిగే శ్రీకాంత్ కురుమ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకొని ఉప్పల్లో నిర్మించబోయే కురుమ భవనం త్వరలో పూర్తి చేయాలని కురుమ కులస్తులు సుఖసంతోషాలతో ధనదాన్యాలతో ఆరోగ్యంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది.

# మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ





**మల్లాపూర్,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రేషన్ కార్డు ఉన్న ప్రతి నిరుపేదలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఉన్న పలు రేషన్ షాపుల్లో మంగళవారం ఉదయం సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్,పీజీ. సుదర్శన్, దంతురి రాజు,గౌడ్,నెమలి అనిల్, కోయగూర బాలరాజ్,జెమిలా బేగం, ప్రభాకర్ రెడ్డి, పర్వతాలు, మనోహర్,సురేష్ గౌడ్, ఎస్ వి.కిట్టు, రాజేష్, శ్రీకాంత్ రెడ్డి,జానీ భాయ్, జాఫర్, శైలజా,సోనీ, లావణ్య, లక్ష్మి, సునీత, రాహుల్, గణేష్, ఫిరోజ్, రవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో ఉప్పల్ స్టేడియం..

**ఉప్పల్ యూత్ కాంగ్రెస్ పిలుపు**

**హెచ్ సిఏ అధ్యక్షుడి వైఖరి నిరసిస్తూ ఉదయం జగన్ మోహన్ రావు నేడు దిష్టిబొమ్మ దహనం..**

**ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పిలుపు**



**ఉప్పల్,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆరోపించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు వైఖరిని నిరసిస్తూ బుధవారం ఉదయం ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్ద ఆయన దిష్టిబొమ్మ బొమ్మ దహనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్ ను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ కు అక్రమంగా అమ్మకాలు చేస్తుందని,క్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్టేడియం వద్ద హెచ్ సిఏ అధ్యక్షులు జగన్మోహన్ రావ్ దిష్టిబొమ్మ దాన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం..



**ఉప్పల్,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** శ్రీ రామ నవమి వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శ్రీ రామాలయం నిర్మల్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

## అంజన్న స్వాములకు అన్నదాన కార్యక్రమం..






**బెల్లంపల్లి,ఏప్రిల్01(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో ఎండి బండి మమత లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన అంజన్న స్వాములు పూజలో పాల్గొని అంజన్న స్వామికి భజనలతో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వాములకు అన్నప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ పాల్గొన్నారు.

# మల్లాపూర్ రేషన్ షాపులలో సన్నబియ్యాన్ని ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి మంగళ వారం మల్లాపూర్ డివిజన్ లోని రేషన్ షాప్లలో సన్న బియ్యం పథకం కింద ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణి కార్యక్రమాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్బంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 89.73 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉండగా,వీటి ద్వారా 2.8 కోట్ల మంది ప్రజలు లబ్ది పొందుతున్నారు,రేషన్ దుకాణాల ద్వారా 3.10 కోట్ల మందికి ఉచిత సరుకు బియ్యం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు.ఈ పథకానికి ప్రభుత్వం ఏటా రూ.10,600 కోట్లు ఖర్చు చేస్తుందని,సంపన్నులు తినే సన్న బియ్యం పేదవాడికి అందించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ప్రజలకు పెద్దన్న లాగా ఉన్న ముఖ్యమంత్రి రేవంతన్న,కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఈ సందర్బంగా నెమలి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ. సుదర్శన్,బొంగొని ఉమేష్ గౌడ్,దంతూరి రాజు గౌడ్,మెరుపుల బాలరాజ్ గౌడ్,జమీలా బేగం, కోయలకొండ రాజేష్,పర్వతాలు,ప్రభాకర్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పరా సాయి కిరణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ గౌడ్, కార్యదర్శి జానీభాయ్,జాఫర్, ఎస్ వి.కిట్టు, సురేష్ గౌడ్,ఎస్ సి. సెల్ అధ్యక్షులు మనోహర్,ఎన్ఎస్ యుఐ. అధ్యక్షులు బాతరాజు రాహుల్,మహిళా అధ్యక్షురాలు సోనీగౌడ్,ఫిరోజా?న్,రవి, శైలజ, లక్ష్మి,లావణ్య,సునీత,సాయి,గణేష్,విష్ణు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**హబ్సిగూడ,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ లోని వెంకట్ రెడ్డినగర్‌లో మంగళ వారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఉప్పల్ నియోజగ వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో 89,946 కుటుంబాలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి,బిళ్ళకంటి యాదయ్య,ఉపేందర్ రెడ్డి,జిల్లా ఎస్.టి చైర్మన్ గణేష్ నాయక్,శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షులు విజయ్,పేట మురళి ముదిరాజ్,శ్రీనివాస్ చారి,ధర్మేందర్ నాయక్,బాలయ్య బాబు, కిషోర్, సీదులు, నర్సింహా,బొట్టు యాదగిరి, ఎస్ పి.ప్రకాష్ అకులసురేష్ ,వాసు,సంపత్,రాజు, సంజీవ్, మల్లయ్య, కొమరయ్య, కంకయ్య టిల్లు, ముస్తఫా పాషా, నయీమ్, శివకాంత్, భాను రఘు, భాస్కర్ నాగచారీ, సొలొమాన్ చోట బాబీ, అశ్వంత్, ధనలక్ష్మి, లక్ష్మి, శిరీష ,జోతి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే హర్షనీయం..

విజన్ ఎన్జీవో డైరెక్టర్ వంగరీ కైలాస్



**రామయంపేట,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** పదకొండేళ్ల బాలికను తాకరానిచోట పట్టుకోవడం, ఆమె పైజామా లాగడం,ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై,భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది.ఈ నిర్ణయం పిల్లల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగని,విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ వంగరి కైలాస్ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేకమైన 5 పిటిషన్ లను సుప్రీంకోర్టు అంగీకరించిందని,బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇవ్వడం స్వాగతించదగ్గ విషయం అన్నారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ పిల్లల రక్షణ,హక్కుల కోసం 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ తో కలిసి పోరాడుతోందని,విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మెదక్,నిర్మల్ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని తెలిపారు.దేశంలో ఒక్క ఆడబిడ్డ కూడా అన్యాయానికి గురి కాకూడదని ఆయన అన్నారు.అలాంటి వారికి ఈ అలయన్స్ అండగా నిలుస్తుందని తెలిపారు.పిల్లల హక్కుల పట్ల సర్వోన్నత న్యాయస్థానం ఎంత సున్నితంగా వ్యవహరిస్తుందో ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడం ద్వారా మనకు అర్థమవుతుందన్నారు. ఈ కేసులో ముఖ్య విషయాలను ఆయన తెలియజేస్తూ..ఈ తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు ముఖ్యంగా, 21,24, 26 పేరాలలో తీర్పు పూర్తిగా సున్నితత్వం లేకపోవడాన్ని గుర్తించారని,దాదాపు నాలుగు నెలల చర్చల తర్వాత ఇచ్చిన ఈ తీర్పు చట్ట విరుద్ధంగా,అమానవీయంగా ఉందని ధర్మాసనం పేర్కొందని తెలిపారు.మూడున్నర సంవత్సరాలకు పైగా ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడలేదని, అధికారిక దర్యాప్తు ప్రారంభించకుండా,మూడు సంవత్సరాలకు పైగా కాలయాపన జరిగిందని పేర్కొన్నారు. పేద బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ కాలం విచారణతో,తీవ్రమైన అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు.

## రేషన్ కార్డుదారులు పస్తులు ఉండాలా బిజెపి నాయకుడు కోడి రమేష్



**బెల్లంపల్లి,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో రేషన్ షాపులలో బియ్యం పంపిణీ చేయకుండా మూసి వేశారని ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడుకోడి రమేష్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం, బెల్లంపల్లిలో మాత్రం ఎమ్మెల్యే వచ్చేంత వరకు బియ్యం పంపిణీ చేయమని రేషన్ షాప్ నిర్వాహకులు ఫోన్లు చేసి మూసివేయించారన్నారు. రేషన్ కార్డు దారులు పస్తులుండాలా అని ప్రశ్నించారు.ఒకవేళ ఎమ్మెల్యే పది రోజుల వరకు రాకపోతే అన్ని రోజులు ఈ నిరుపేదలు పస్తులు ఉండవలసిందేనా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు వెంటనే బియ్యం అందించేలా చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం ఇస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకోవడం బాధాకరమని,బిజెపి ప్రభుత్వం ఇస్తున్న వాటా ఎంత.!మీరు ఎంత ఇస్తున్నారు ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే రిలీజ్ చేయాలి..

ఉపాధ్యక్షులు కృష్ణ



**పరిగి,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దళిత బందు నిధులను వెంబడే విడుదల చేయాలని దళిత సంఘాల ఉపాధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో దళిత సంఘాల ఉపాధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన దళిత బంధు పథకంలో భాగంగా గ్రౌండ్ పూర్తి చేసి ఎంపికైన లబ్ధిదారులకు పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే రిలీజ్ చేసి దళితులనీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమంది నాయకులు ఎస్సీల అభివృద్ధి కొరకు పాటుపడుతున్నామని గొప్పలు చెప్పడమే తప్ప ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన పథకాలను నిర్వీర్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన దళిత బంధు పతకాన్ని మొదటి విడుదల చేయడంతో లబ్ధిదారులు ఆర్థికంగా ఎదుగుతున్నారని అలాంటి పతకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేయడమేంటని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా అంబేద్కర్ భరోసా పేరు మార్చి ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి స్పందించకపోవడం సిగ్గుచేటని చెప్పుకొచ్చారు. ప్రభుత్వంలో భాగమైన స్పీకర్,గడ్డం ప్రసాద్ ఉపముఖ్యమంత్రి,మల్లు భట్టి విక్రమార్క ఉండి కూడా దళితుల అభివృద్ధి కొరకు మాట్లాడక పోవడం బాధాకరం అని వాపోయారు. అసెంబ్లీలో దళిత నాయకులు ఉండి కూడా దళితులకు ఇలాంటి ప్రయోజనం కలగడం లేదని, ఇకనైనా ప్ర భుత్వంలో భాగమైన ప్రజా ప్రతినిధులు,దళిత నాయకులు, దళిత అభివృ ద్ధిపై స్పందించాలని కోరారు లేనిపక్షంలో దళిత బంధు పథకానికి అర్హులైన లబ్ధిదారులందరూ ఏకమై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని వివరించారు

## జిఎం కార్యాలయంలో లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు..?



**మందమర్రి,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** 2025-26 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏరియాలోని జిఎం కార్యాలయంలో సిరి సంపదలు కురిపించే లక్ష్మి దేవికి ఏరియా జిఎం దేవేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో సిరుల తల్లి లక్ష్మి దేవికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం ఫైనాన్స్ ఆర్వీఎస్ ఆర్కె ప్రసాద్,ఏరియా రక్షణ అధికారి రవీందర్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సైలేంద్ర సత్యనారాయణ,నాయకులు ఓ.రాజశేఖర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సిబ్బంది,జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం





**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళ వారం పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిలుకానగర్ లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ,రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ రఘపతి రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్,కొంపల్లి బాలరాజ్, ఆగం రెడ్డి,బొమగోని దాస్ గౌడ్, అమరేశ్వరి బల్వంత్ రెడ్డి,నల్లవెలి మహేందర్ ముదిరాజ్ సుశీల, రాధాకృష్ణ, శ్రీరాముల, జంగయ్య, జగదీష్, సుభారావు,రాముగౌడ్,గణేష్, శంకర్, హాసన్ శివ, అమర్, వెన్ను రమేష్,సత్యం, సోనూ కిరణ్ సురేష్ గుప్త, ఎండీ.అఫ్జల్,వి. రమేష్ ఎండీ. మ నన రఘు రాజేష్,శ్రీనివాస్‌గీత, శోభా రెడ్డి హేమ లత, జ్యోతి విజయ,సంధ్య, సునీత, పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో రాజేంద్రనగర్ సర్కిల్ రికార్డు

**2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.53.35 కోట్లు వసూలు..**

**గత ఏడాది కంటే రూ.2.34 కోట్లు అదనంగా వసూలు..**

**ఏప్రిల్ 30 లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ..**

**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01** ఆస్తి పన్ను వసూళ్లలో రాజేంద్రనగర్ సర్కిల్ రికార్డు సాధించింది.?సర్కిల్ పరిధిలో పన్ను వసూళ్లు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.53.35 కోట్లు వసూలైనట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ వెల్లడించింది.గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 2.34 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలైందని తెలిపారు గతేడాది ఇది రూ.51 కోట్లు పన్ను వసూళ్లు అయ్యాయి.మార్చి 31 చివరి రోజు రూ.2.3 కోట్లు వసూలు అయ్యాయి.రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు కావడంతో అధికారులు సంబరాలు చేసుకున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) పథకం అమలు ద్వారా ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీని ప్రారంభించడంతో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు.

**టార్గెట్‌ను మించి ఆస్తి పన్ను వసూలు...**

రాజేంద్రనగర్ సర్కిల్ మరో స్కీమ్ కు అవకాశం కల్పించింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నేటి నుంచి ఏప్రిల్ 30 లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ ప్రభుత్వం కల్పిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేసినందుకు అధికారులను డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ ప్రశంసించారు. వీరితో పాటు బిల్ కలెక్టర్లు,టాక్స్ ఇన్‌స్పెక్టర్లు,కష్టపడి పనిచేయడంతోనే లక్ష్యాన్ని అధిగమించామని కమిషనర్ తెలిపారు.

## హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి..

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్**



**కామారెడ్డి ఏప్రిల్ 01(సూర్యరేఖ)**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్సియు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్సీయూ గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పార్టీ నాయకత్వాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయమాటలు చెప్పారని,ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మునుగాడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ కాదు అని ప్రశ్నించారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఎప్పటికైనా విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సన్నబియ్యం పంపిణి..

**కాంగ్రెస్ నాయకుల సంబరాలు**



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణం 6వ వార్డులో సన్నబియ్యం పంపిణి ప్రారంభించిన సందర్భంగా మంగళవారం మిఠాయిలు పంచి కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు.వార్డ్ ఇంచార్జ్ అర్కాల హేమలత మాట్లాడుతూ...స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామని అన్నారు.రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు జరిగిందని, నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అధ్యక్షులు కొక్కుల కృష్ణమూర్తి,వంగల రమేష్, అర్కాల రాజన్న కర్ణ శ్రీధర్,పుప్పాల శ్రీనివాస్,వార్డ్ యువజన అధ్యక్షులు అందె అశోక్, మహిళ అధ్యక్షురాలు పురాంశెట్టి రాజేశ్వరి,సత్యవతి, శంకరమ్మ,సులోచన,మనీషా, స్వాతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదలు సన్నబియ్యం కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.మంగళవారం కార్పొరేషన్ పరిధిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం పేదల ఇళ్లల్లో మరింత సంతోషం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



**పరిగి,ఏప్రిల్ 01 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో కొత్తగా అవకాశం ఎవరికీ వరిస్తుందన్న ఆశలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ లో అవకాశం ఇవ్వాలని మంగళవారం ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని డిసిసి అధ్యక్షులు, పరిగి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన సహచర ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఢిల్లీలో ఎంపీ,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ని కూడా సహచర ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి,బుయ్యని మనోహర్ రెడ్డి,కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చెల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధి నివారణకు చొరవ చూపాలని మంత్రులు,ఎమ్మెల్యేకు వినతి





**రాజేంద్రనగర్,ఏప్రిల్0** తలసేమియా వంటి ఆరోగ్య సమస్యను నివారించేందుకు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసీఎఫ్) ఆఫ్ బిజెఎంసి అధ్యక్షులు అధ్యక్షుడు వినయ్ రెడ్డి అన్నారు.ఈ మేరకు ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ మేరకు మంగళవారం రాజేంద్ర నగర్ టి.ప్రకాష్ గౌడ్, మంత్రులు సీతక్క?, సి.దామోదర్ రాజ నరసింహలను వారు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు విషయాలను వారికి వివరించారు. ప్రధానంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి తరచుగా రక్తమార్పిడి చేయవలసి వుంటుంద న్నారు.ఈ మేరకు నగరంలోని శివరాంపల్లి వద్ద తలసీమియా,సికెల్ సెల్ సొసైటీ వారి హాస్పిటల్, రీసెర్చి సెంటర్ లో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు వివిధ స్వచంధ సంస్థలు,ఆల్ కాలనీస్ ఫెడరేషన్ బిజెఎంసీ ఆధ్వరంలో కూడా రక్తదాన శిభిరాలను నిర్వహించి మద్దతు ఇవ్వడం



జరుగుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు తల్లిదండ్రులు ప్రెగ్నెన్సీ ముందు రక్త పరీక్ష చేయించుకుంటే వ్యాధిని నివారించవచ్చన్నారు. కానీ చాలా మంది ఈ వ్యాధి గురించి తెలియక పోవడం వల్ల జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. ఈ తలసేమియా వ్యాధి నివారణకు ప్రభుత్వం నుంచి సహకారం చాలా అవసరమన్నారు.ఈ మేరకు శివరాంపల్లిలోని హాస్పిటల్ ను సందర్శిం చి సిబ్బందిని వివరాలు అడగాలని కోరారు.ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ ఉపాధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ ధ్యేయం




మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**మణికొండ,ఏప్రిల్ 01** ప్రజల సమస్యల పరిష్కారానికి మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ చొరవతో పని చేస్తున్నట్లు మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.ప్రజల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియ జేయాలని,పరిష్కారానికి చొరవ చూపుతామ న్నారు.మంగళవారం మణికొండ బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.అందులో భాగంగా ఫ్రెండ్స్ కాలనీ పార్క్ నుంచి తులిప్ గార్డెన్ కాలనీలలో పర్యటించారు.చట్ట విరుద్ధంగా 24 డిసెంబర్ 2024 రోజున తెలంగాణ మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు చెప్పా పెట్ట కుండా ఆస్తి పన్ను పెంచడం జరిగిందన్నారు.ఆ పెరుగుదల పాత తేదీ 1 అక్టోబర్ 2024 నుంచి అమలుపరుస్తున్నామని చెప్పారన్నారు.ఈ విషయమై మణికొండ మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఇంటి పన్ను కొందరికి పెంచక, నోటీసులాంటిది ఇవ్వ కుండా కొందరికి 3 రెట్లు పెంచడం,ఈ పెంచిన తీరును మున్సిపల్ అధికారులను ప్రశ్నించినప్పుడు గవర్నమెంటు ఆదేశాలను చూపించకపోవడం, పైపెచ్చు గత సంవత్సరం కొంత మందికే పెరిగింది గాని,ఈ సంవత్సరం అందరికీ పెంచుతామని చెప్పి తెలియజేయడం విడ్డూరం గా ఉందన్నారు.ఇంటి పన్ను పెంచిన విషయం మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ లో కూడా చర్చ చేయకుండా,కనీసం అధికారిక ప్రకటన చేయకపోవడం,వారి బాధ్యతలను విస్మరించినట్టు గా ఉందని స్థానికులు వాపోయారన్నారు.ఈ విషయంపై మణికొండ మున్సిపాలిటీ ప్రకటన చేయాలని బిఆర్ఎస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేశారు.మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, దీనికి తోడు స్తానిక లైన్ మెన్ ల హస్త లాఘవంతో నిర్ణీత సమయంలో మంచినీరు వదలకుండా ప్రజలకు ఇబ్బంది కలుగచేస్తూ నీటి సరఫరా ఎప్పుడూ అని అడుగుతే తల తిక్కగా సాయంత్రం నాలుగు తర్వాత ఎప్పుడన్నా వదు లుతం అని జవాబు చెపుతున్నారని స్థానికులకు తమ బాధను వెళ్లిబుచ్చారన్నారు. కావున హైదరా బాద్ వాటర్ వర్క్సవారు తక్షణమే స్పందించి చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్న వారిని వెంటనే బదిలీ చేయవల సిందిగా బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తే లేని యెడల ప్రజల సహకారంతో ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కొన్ని చోట్ల రోడ్ల రిపేర్లు కారణంగా మట్టి కుప్పలు గుట్టలుగుట్ట లుగా పోసి ఉండడం వలన రాకపోకలకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని,చాలా చోట్ల చెత్త కుప్పలు పోగు చేసి పెట్టడం అందువలన దోమలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతిని ఇబ్బందుల పాలవుతున్నారని కావున మున్సిపాలిటీ వారు స్పందించి మట్టికుప్పలను, చెత్త కుప్పలను తొలగించాలన్నారు.సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ తరపున మరింత చొరవ చూపుతున్న ట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,కుంభగల్ల ధనరాజ్,బుద్దోలు బాబు,శ్రీని వాస్ చారి,అందే లక్ష్మణ్ రావు, గోరు కంటి విఠల్,బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి,సంఘం శ్రీకాంత్,రాజేంద్ర ప్రసాద్,దిలీప్, బొడ్డు శ్రీధర్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## బీజపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01** బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డిని రాజేంద్రనగర్ పార్టీ ఆఫీస్‌లో రంగారెడ్డి జిల్లా రూరల్ జనరల్ సెక్రెటరీ వై.శ్రీధర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు,సీనియర్ నాయకులు యాదగిరి,వై. గోపాల్ పాల్గొన్నారు.



## ఈ నెల 4 న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..



**ఉప్పల్,ఏప్రిల్ 01** ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నత్త నడకన నడుస్తున్న పనులకు వ్యతిరేకంగా ఈ నెల 4వ తారీకు ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద జరుగు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేకల మధుసూదన్ రెడ్డి,మేకల హనుమంత్ రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్,గోనె అర్జున్ రెడ్డి,బిక్కుమల్ల రమేష్,గిరి రామకృష్ణ,లు అన్నారు.నిరసన కార్యక్రమానికి ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు.అందులో భాగంగా మంగళవారం ఉప్పల్ గ్రామ పెద్దలు,వర్తక సంఘం వారు,అన్ని పార్టీల నాయకులు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఎట్టి పరిస్థితుల్లో 4 వ తేదీన జరుగు నిరసన కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.ఉప్పల్ ప్రజలను ఏకం చేసి విజయవంతం చేయాలని అందరూ ముక్తకంఠంతో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ నరసింహారెడ్డి,మేకల శివారెడ్డి,బిజెపి నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి,మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్,శ్రీనివాస్ శర్మ,ఫణీంద్ర,నర్సిరెడ్డి,మేకల దయాసాగర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్,జల్లి మోహన్,పూడూరి జితేందర్ రెడ్డి,పంగా మహేందర్ రెడ్డి,బింగి భరత్ గౌడ్,పంగరాజేశ్వర్ రెడ్డి,పోగుల సోమిరెడ్డి, సత్యరాజ్ గౌడ్,కాయ హనుమంత్,ముదిగొండ జగన్,నవీన్ గౌడ్,నరేంద్ర చౌదరి,జహంగీర్,గ్రామస్తులు జగదీశ్వర్ రెడ్డి,మేకల రామ్ రెడ్డి,మేకల సంతోష్ రెడ్డి,మహంకాళి నరసింహ ముదిరాజ్,కల్లూరి వేణు,గిరి చక్రధర్,సుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం గురించి సత్య గ్రహ దీక్ష..







**శివంపేట,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర సత్య గ్రహ దీక్ష బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దేశం మొత్తం వ్యాప్తంగా అమలు చేయాలని హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అంబేద్కర్ బహుజన సంఘం అధ్యక్షులు కుంగారి నరహరి,సామాజిక ఉద్యమకర్త గడ్డం మోహన్ రెడ్డి,జక్కని సంజయ్,న్యూ బిసి ఇంటర్నేషనల్ వస్తాపక డిపి మండల్ మనవడు సూరత్ మండల్,వి హనుమంత రావు,మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిఐసిసి సెక్రెటరీ కలిసి హాజరై మంగళవారం రిలే నిరాహారదీక్ష పడితే అక్రమంగా భక్తుల సిద్దేశ్వరుని అరెస్టు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అందరూ తెలంగాణ భవన్ పార్లమెంటు ముందు అందరూ అగోల్నకు దిగడం జరిగింది.

## సింగితం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



**ఆందోల్,ఏప్రిల్01 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్నసన్న బియ్యం పంపిణిలో భాగంగా రాయికోడ్ మండలంలోని సింగితం గ్రామ ములో రాయికోడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ యూత్ మాజీ అధ్యక్షులు ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాజు కుర్మ,రేషన్ డీలర్ బీ.రవి కుమార్,అదే విధంగా బీమ్ ఆర్మీ మండల్ అధ్యక్షులు అనిల్ కుమార్, సాయన్న,రాజు మనయ్య విట్టల్,ఆఫ్సార్, దత్తురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ







## సన్న బియ్యంతో పేదింట్లో సంతోషం..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,ఏప్రిల్01(సూర్యరేఖ)** పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీశైలంకు చెందిన రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు ఆయన ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ ఉగాది పండుగ చరిత్రపుటల్లో నిలిచిపోతుందని అన్నారు.దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారన్నారు.పేదల సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు రేషన్ దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యంతో పేదింట్లో సంతోషం వ్యక్తం అవుతుందని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్, మురళి, తాజ్ బాబా,కోఆప్షన్ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అణచివేతలకు బెదిరేది లేదు

**హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01**ంకాంగ్రెస్ ప్రభుత్వ అణచివేతలకు బెదిరేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం నడపడం చేతకాక యూనివర్సిటీ భూములను అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హెచ్‌సీయూ భూముల ను చదును చేయకుండా అడ్డుకునేందుకు వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు తోకల శ్రీనివాస్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. హెచ్ సియూ భూములపై టీజీఐఐసి ఆధ్వర్యంలో అధికారులు పోలీసుల సమక్షంలో రాత్రింబవళ్ళు అడవిని చదను చేస్తున్నారని అన్నారు.అరుదైన జంతు, వృక్ష సంపద కలిగిన అందమైన ప్రాంతాన్ని జెసిబిలు నలువైపుల చుట్టుముట్టి అడవిని నామరూపం లేకుండా చేస్తున్నారని అన్నారు. అడవిని మైదానంగా మార్చి కార్పొరేట్ కంపె నీలకు వేలంలో కట్టబట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వేల వణ్యప్రాణులు జీవనాన్ని ఆగమ్యగోచరం చేస్తున్న ఈ ప్రభుత్వానికి పునరాలోచన చేయాలని విన్నపం చేస్తున్నట్లు కోరారు.ప్రభుత్వం నడపడానికి యూనివర్సిటీ భూమి అమ్ముకోవడంకన్నా దరిద్రమైన పరిపాలన ఏంటని ప్రశ్నించారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున అడ్డుకుంటామని,బిజెపి పార్టీ తగిన బుద్ధి చెప్తుందన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు.భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహ రించుకోవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.భూముల వేలాన్ని ఉపసంహరించుకొని పక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# బీసీ గళాన్ని కేంద్రానికి చాటి చెప్పాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

### మంత్రి,టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01** కేంద్ర ప్రభుత్వానికి బీసీ గళాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీల రిజర్వేషన్లు పెంచే విధంగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,శ్రీహరి,ఇతర బిసి ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఢిల్లీ బలయదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల మహాధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య ఉద్యోగ,స్థానిక రంగాలలో బిసిలకు 42 రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో నేర్చాలని డిమాండ్ చేశారు.బీసీలకు దేశవ్యాప్తంగా విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పెద్దఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సన్న బువ్వ సంబురాలు..



**మందమర్రి,ఏప్రిల్ 01,)(సూర్యరేఖ)** పేదల ఆకలి తీర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి సన్న బువ్వ సంబరాలు నిర్వహించారు.మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో రేషన్ దుకాణాల్లో నాణ్యమైన ఉచిత సన్నబియ్యం పంపిణి పథకాన్ని రేషన్ షాప్ ల ద్వార ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్,లు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామని అన్నారు.పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఎంతోమంది సీఎంలు వచ్చి పోయారు కానీ ఏ సీఎం కూడా సన్నబియ్యం ఇవ్వలేదని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి మాట నిలుపుకున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు జరిగిందని,నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,పుల్లూరి లక్ష్మణ్,గడ్డం రజిని,మంకు రమేష్,నెరవేట్ల శ్రీనివాస్,మంద తిరుమల్ రెడ్డి,ఎండి సుకూర్,జమీల్, రాజు,రాచర్ల రవి,బుర్ర ఆంజనేయులు, సోతుకు ఉదయ్,సట్ల సంతోష్, రాచర్ల గణేష్,రాయబారపు కిరణ్,మాయ తిరుపతి, బండి శంకర్,వీరన్న,నరసయ్య రావుల శ్రీనివాస్, రాజయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలి..

**వ్యవసాయ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఆర్. జంగయ్య**



**పరిగి,ఏప్రిల్ 01(సూర్యరేఖ)** జిల్లా వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలను లాటరీ ధర ఎంపికైన లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ రైతు కార్మిక సంఘం పరిగి మండల అధ్యక్షుడు ఆర్ జంగయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కాకపోవడం ఏంటని ప్రశ్నించారు.గత పది సంవత్సరాలుగా ఎస్సీలకు ఎలాంటి లబ్ది చేకూరాలేదనీ,ఎస్సీల కోసం కేటాయించిన బడ్జెట్ ఎటు పోతుందనీ,వేలకు వేలు ప్రజల ద్వారా పన్నులు కట్టించుకొని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం..దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వినియోగించుకోవడం సరైన పద్ధతి కాదని తీవ్ర అసహనం గురయ్యారు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం కండ్లు కాయలు కాసే విధంగా ఎదురు చూశామని,ఆ నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడం ఏంటని అన్నారు.పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే సబ్సిడీ రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,రాష్ట్ర ముఖ్యమంత్రిగాని స్పందించి ఎస్సీ కార్పొరేషన్ రుణాలను వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఏ.కృష్ణ మహారాజ్ (ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ )జైపాల్, ఆర్లల్లయ్య,సింహ,ఈ.శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ తిరుమల నవీన్



**అందోల్,ఏప్రిల్01(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ యువనాకుడు నిరుపేదల పెన్నిధి తిరుమల నవీన్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పతకాన్ని జంగి కె గ్రామంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి,దత్తు,రేషన్ డీలర్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు వందల మంది కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

## ఏకకాలంలో నృత్యం ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్







**మంచిర్యాల,ఏప్రిల్01(సూర్య రేఖ)**అం దెల రవళి కూచిపూడి నృత్యాన్ని 400 ల మంది కళాకారులు ఒకే వేదికపై ఏక కాలంలో ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించి మంచిర్యాల జిల్లాకు కళా వైభవాన్ని చాటారు.జిల్లా కేంద్రంలోని పద్మావతి గార్డెన్ లో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ అండ్ సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం పేరిట తెలుగు కీర్తిని చాటే విధంగా నిర్వహించిన కార్యక్రమంలో కూచిపూడి గురువులు కళాకారులు కళాభిమానుల మధ్య లార్జెస్ట్ కూచిపూడి నృత్యాన్ని ఏకకాలంలో అత్యంత వైభవంగా ప్రదర్శించి ప్రేక్షకుల్ని రంజింపజేశారు.దేశంలోని పలు రాష్ట్రాల నుండి కళాకారులు పాల్గొని తొమ్మిది నిమిషాలపాటు కళాకారులు ప్రదర్శించిన నృత్యం చూపరులను కనుల విందు చేసింది.అక్కడకు వచ్చిన ఎంతో మంది తమ హర్షద్వానాలతో ప్రదర్శనను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు పాల్గొని కళలను ప్రోత్సహించి ప్రేరణ కల్గించాల్సిన అవసరం ఉందని అన్నారు.టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు,సలహాదారులు ఉదారి చంద్రమోహన్ గౌడ్,దుర్గం రాజేష్ నేతకాని మాట్లాడుతూ..పాఠశాల స్థాయిలోనే కళలను ప్రోత్సహించే సంఘాలు ఉండాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ యాదవ సంఘము మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నల్వల సమ్మయ్య యాదవ్,జనసేన పార్టీ మంథని ఇంచార్జి మాయ రమేష్ లు మాట్లాడుతూ. కూచిపూడి నృత్యం తెలుగువారికి ఎంతో ఇష్టమైందని అన్నారు.మంచిర్యాలలో కూచిపూడి నృత్యరూపకం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కడం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ సందర్భంగా టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సునార్కర్ రాంబాబు నేతకాని హర్షం వ్యక్తం చేశారు.గురువు కేంద్ర సంగీత సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం రామలింగ శాస్త్రి,నాట్య విశారద మాచిరాజు రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కళాకారులు ఏకకాలంలో నృత్యం చేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ రికార్డ్స్ లోకి ఎక్కారు.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ రికార్డ్స్ నిర్వాహకులకు సర్టిఫికెట్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్య గురువులు,టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మడ్డి వేణుగోపాల్ గౌడ్,ఉపాధ్యక్షులు గడ్డం మానస,కార్యదర్శి సాయి (నటరాజ),మనిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్సంటేజీల పంచాయితీలు

**మహబూబ్ నగర్ :** పంచాయతీలలో పక్కగా రోడ్ల తో పాటు ఇతర నిర్మాణాలను పక్కాగా కాంట్రాక్టర్లతో చేపించేందుకు ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయ డం జరిగింది. కాగా అధికార యంత్రాంగం ఆ శాఖ ఎందుకు ఉందో అనే విషయాన్ని మర్చిపోయినట్లు కనిపిస్తుంది.ప్రతి పనికి ఓ పర్సెంటేజీ అధికారి హోదాన్ని బట్టి అంతర్లింగానే పర్సంటేజీల పర్వం కొనసాగు తుందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. పనులు చేయించడంలో పర్సంటేజీలు తీసుకుంటున్నట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను చూస్తే పర్సంటేజ్ లో ఉన్నందుకే ఈ పనులు ఇలా నాసిర కంగా ఉన్నాయని ఆలోచన మనకు తప్పదు. నిబంధనలో 100% పాటించకపోయిన పరవాలేదేమో కనీస నిబంధనలు పాటించిన వేసిన సిసి రోడ్లతోపాటు నిర్మించిన బిల్డింగులు కూడా నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. నామమాత్రంగా పర్యవేక్షణ చేయడం ద్వారా నిర్మాణంలో నాణ్య త లోపిస్తుంది. అధికారులు పర్యవేక్షణ తగ్గింది.. పనులు చేయకంటే ముందే ఆ పనులకు ఉపయోగిస్తున్న సిమెంటు, కంకర, ఇసుకలతో ట్యూబ్ టెస్ట్ చేయవలసి ఉం టుంది.దాదాపు 15 రోజులపాటు ఈ టెస్ట్ కి సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత 80 క్వాలిటీ ఉన్నట్లు తేలాలి. అప్పుడే నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకు ఉపయోగించి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. కాగా అవేవి ఇక్కడ పట్టవు. అధికారులకు ఈ టెస్టులు చేయడమే మర్చిపోయారు..కేవలం నమామాత్రంగా పర్యవేక్షణ చేస్తూ పనులు చేశారా ? బిల్లులు మంజూరు చేసామా ? మళ్లీ కొత్త పని వచ్చిందా మరో కాంట్రాక్టుకు ఇచ్చామా ? అది పూర్తయిందా ? ఈ విధానంతోనే యేండ్ల తరబడి సిసి రోడ్లతో పాటు వివిధ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.

**అసలు నిబంధనలు ఎందుకు ఉన్నట్టు...?**

ఒక్క క్షణం ఆలోచించండి... ప్రతినెల ఒక సామాన్యుడు నల్ల బిల్లు కట్టకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికార యంత్రాం గం కోట్లాది రూపాయలు దుర్యోగం అవుతున్న ఎందుకు నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందో ఆలోచించండి. తప్పు ఎక్కడ జరుగుతుంది ? ఎందుకు జరుగుతుంది..?ఇలా



నాణ్యత లేని సిసి రోడ్లు వేసి బిల్లులు మంజూరు చేసి తీరా అది గ్రేస్ పీరియడ్ కాకముందే వేసిన సిసి రోడ్డు పోయినప్పటికీ కూడా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఉన్నత అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తేనే ప్రభు త్వం లక్షలను .. ప్రజలు పెట్టుకున్న నమ్మకాలను నిజం చేసే అవకాశాలు మెండుగా ఉంటాయి.

**ఎవరు బాధ్యులు...?**

పర్యవేక్షణ చేయవలసిన పంచాయతీరాజ్ శాఖ సిసి రోడ్లతో పాటు ఇతర నిర్మాణ పనులలో అంతంత మాత్రమే పర్యవేక్షణ చేస్తుంది. క్వాలిటీ కంట్రోల్ అనుమతులు కూడా కొన్ని విభాగాలలో ప్రైవేట్ వారికి సైతం ఇవ్వడం జరిగింది. ఎవరి లెక్క వారు తీసుకొని ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తే నష్టపోయేది జనమే.. జనం చెల్లించిన పన్ను రూపకంగా వచ్చిన డబ్బులు.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రజలకు నాణ్యతగా అందవలసిన పనులు అందడం లేదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.నియోజకవర్గంలో ఇటీవల సిసి రోడ్లు వివిధ పనులు వేగవంతంగా జరిగాయి. సంబంధిత అధికారులతో కాంట్రాక్టర్లు పర్సంటేజ్ లకు సంబం ధించి అంతర్లేనంగా గొడవకు దారి తీసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇకనైనా ఉన్నత అధికార యంత్రమైన కనీసం నెలలో ఒక్కసారైనా గ్రేస్ పీరియడ్ పూర్తి చేసుకున్న సిసురులను పరిశీలించి బాధ్యతలపై చర్యలు తీసుకుంటే వేస్తున్న రోడ్లు నాణ్యతగా వేసే అవకాశం ఎంతైనా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. శాఖ పరిధిలో సిసి రోడ్లు, వివిధ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ ఎక్కడ కూడా కాంట్రాక్టర్ నుంచి పర్సెం టేజీలు తీసుకునే పరిస్థితి లేదు. ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నాం. నా పరిధిలో ఒక ఫైల్ కూడా పెండింగ్ పెట్టను. అలా పెడితే పర్సంటేజ్ కోసమే ఆపినట్లు తెలుస్తుంది.నా కింది స్థా యి అధికారులు ఎవరైనా ఎక్కడైనా ఇబ్బందులు పెడితే నా దృష్టికి రాలేదు. అలా వస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాంట్రాక్టర్ నుంచి పర్సంటేజ్ తీసుకొని పనులు నాణ్యత లేకుండా చేయవలసిన అవసరం లేదు. ప్రతి పనిలోనూ నాణ్యతను పాటిస్తున్నాం.

నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ, మహబూబ్ నగర్ జిల్లా

# పెగడపల్లిలో ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

**పెగడపల్లి (ధర్మపురి) :** ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొనిమండల కేంద్రంలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, మంత్రి వర్గంలో చోటు దక్కాలని, ప్రజలకు అందుబాటులో ఉండి, ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న లక్ష్మణ్ కుమార్ సేవలు రాష్ట్రమంతా ఉపయోగపడేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆలయంలో స్వామి వారి పల్లకి సేవ నిర్వహించి, పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద కేక్ కట్ చేసి, కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, మండల నాయకులు కడారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఓయూ జేఏసీ చైర్మన్ కోలాపురి చంద్రశేఖర్, నాయకులు అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీరాం అంజయ్య, పటేల్ సత్యనారాయణ రెడ్డి, అజ్మీర అంజి నాయక్, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, కాసవేని కుమార్, మోదుంపల్లి ఎర్ర అంజయ్య, లక్ష్మణ్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, చాట్ల ప్రశాంత్, తడగొండ తిరుపతి, వడ్లూరి ప్రవీణ్ కుమార్, లింగంపల్లి మహేష్, నరేందర్, పెద్ద సత్యం, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు విష్ణు, నీరటి రాజేందర్, బుర్ర సంపత్ కుమార్, తడగొండ కుమార్, లక్ష్మణ్, పుల్కం జలపతి, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, ఆత్మకూ రు అశోక్, మల్యాల ఎల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్



**మంచిర్యాల,ఏప్రిల్01(సూర్య రేఖ)** తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల పట్టణానికి చెందిన డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఎన్నికయ్యారు.మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలి ఏరియాలోని హోటల్ క్లేరియన్ లో నిర్వహించిన ఎన్నికలో హై కోర్ట్ జస్టిస్ పి నవీన్ రావు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి 10 జిల్లాల నుంచి 20 మంది ఓటర్లు పాల్గొనగా చంద్రమోహన్ గౌడ్ 20/20 ఓట్ల మెజారిటీ సాధించి రాష్ట్ర ఉపాధ్యక్షుని గా విజయఢంకా మోగించారు.రాష్ట్ర అసోసియేట్ సెక్రటరీగా సుకుమార్ ఫ్రాన్సిస్ గెలుపొందారు.తమ గెలుపుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సెక్రటరీ పృద్వీశ్వర్ రెడ్డి,వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల లో సైతం భాస్కెట్ బాల్ గేమ్ అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం



**మంచిర్యాల,ఏప్రిల్01(సూర్య రేఖ)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 న సింగరేణి ఎస్సి,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్,ఎస్సీ,ఎస్టీ ఆఫీసర్స్ అసోసియేషన్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాలని తలసేమియా సికిల్ సేల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ కోరారు.సింగరేణి వ్యాప్తంగా మందమర్రి,శ్రీరాంపూర్, రామగుండం ఏరియాల వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని కోరారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు 832 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని,వీరందరికీ ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తము జీవితాంతం ఎక్కించాల్సి ఉంటుందని,అలాగే మంచిర్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో రక్తం అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు కిడ్నీ డయాలసిస్,గర్భిణీ స్త్రీలకు,రక్తహీనత వారికి,శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారందరికీ మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా రక్తాన్ని అందించబడుతుందన్నారు.ప్రస్తుతం వేసవిలో కాలేజీ విద్యార్థులకు పరీక్షల సమయం,అనంతరం విద్యాసంస్థలకు సెలవులు ఉండటంతో రక్తం కొరత తీవ్రంగా ఉందని,వీరికి రక్తం దొరకకపోతే మృతి ఒడిలోకి చేరుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎస్సీ,ఎస్టీ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు: కల్యాణ్ రామ్

“అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సినిమాలోని అమ్మ పాత్రకి విజయశాంతిగారు ఒప్పుకోవడం వల్లే నేను ఈ సినిమా చేశాను. అమ్మలను గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. మా సినిమాని అమ్మలందరికీ అంకితం ఇస్తున్నాం” అని హీరో కల్యాణ్ రామ్ అన్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్, సయీ మంజ్రేకర్ జోడీగా, విజయశాంతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించిన ఈ సినిమాలోని ‘నాయాల్ది..’ అంటూ సాగే పాట లిరికల్ వీడియోను సోమవారం నరసరావుపేటలో రిలీజ్ చేశారు మేకర్స్. రఘురాం సాహిత్యం అందించిన ఈ పాటని నకాష్ అజీజ్, సోనీ కొమాండూరి పాడారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ%-%“ఈ వేడుక చూస్తుంటే పాట రిలీజ్‌లా లేదు.. ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ సక్సెస్‌మీట్‌లా ఉంది” అన్నారు. “పల్నాటి పౌరుషం కల్యాణ్‌రామ్‌గారి క్యారెక్టర్‌లో కనిపిస్తుంది” అన్నారు ప్రదీప్ చిలుకూరి. “ఈ సాంగ్‌ను పల్నాడులో లాంచ్ చేయడం చాలా గర్వంగా ఉంది” అని అశోక్ వర్ధన్ చెప్పారు.

ఎన్టీఆర్.. సీఎం..సీఎం

ఈ పాట ఈవెంట్‌కి కల్యాణ్‌రామ్ వచ్చింది మొదలు ఎన్టీఆర్ సీఎం అంటూ అభిమానులు పెద్దగా నినాదాలు చేశారు. హీరో ఎన్టీఆర్ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ సీఎం.. సీఎం.. అనే నినాదాలతో హోరెత్తించారు.

# టాలెంట్‌తో పనిలేదు.. అలాంటి వాళ్లకే ఛాన్సులు ఇస్తున్నారు

టాలెంట్ ఎంత ఉన్నా సరే చిత్రపరిశ్రమలో రాణించడం చాలా కష్టమని ఢిల్లీ బ్యూటీ ‘పాయల్ రాజ్‌పుత్’ అన్నారు. దర్శకుడు అజయ్ భూపతి సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన ఈ బ్యూటీ హిట్ కొట్టింది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు వారికి దగ్గరైంది. ఈ మూవీ తర్వాత ఆమె వరుస సినిమాలు చేసినప్పటికీ ఏదీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, చాలారోజుల గ్యాప్ తర్వాత వచ్చిన ‘మంగళవారం’ సినిమాలో తన నటనతో విశ్వరూపం చూపింది. ఈ సినిమా భారీ విజయం అందుకోవడమే కాకుండా ఒక నటిగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. ‘మంగళవారం’లోని నటనకు గాను జైపుర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఉత్తమ నటిగా పాయల్ అవార్డ్ అందుకుంది. అయితే, ఈ సినిమా తర్వాత ఆమెకు భారీ ఛాన్సులు వస్తాయని అందరూ ఆశించారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఈ క్రమంలో తాజాగా ఇండస్ట్రీపై పాయల్ ఒక పోస్ట్ చేసింది. ఒక నటిగా రాణించడం అనేది అన్నింటికంటే చాలా కష్టంతో కూడుకున్న విషయం. ప్రతిరోజు కూడా అనిశ్చిత భారంతోనే మొదలౌతుంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ ప్రతిభను కప్పివేసే నెపోటిజం (బంధుప్రీతి ), పక్షపాతంతో నిండి ఉన్న ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను. నాకొక సందేహం ఉంది. నేను అంకితభావంతో ఎంతో కష్టపడుతున్నప్పటికీ వెలుగులు కనిపించడం లేదు. ఆధిపత్యం చెలాయించే ఈ ప్రపంచంలో నిజంగానే రాణించగలనా అనే సందేహం వస్తుంది. అవకాశాలు వచ్చినట్టే వచ్చే చేయి జారిపోతున్నాయి. కొందరు తమ ఇంటిపేరు ఉపయోగించుకొని ఛాన్సులు తెచ్చుకుంటే మరికొందరు సరైన ఏజెంట్స్ ద్వారా దక్కించుకుంటున్నారు. ఇలాంటివి నేను చాలా గమనించాను. ఇలాంటి ప్రదేశంలో నేను రాణించగలనా అనే సందేహం వస్తుంటుంది.’ అని పాయల్ అన్నారు. మంగళవారం (2023) తర్వాత పాయల్ రాజ్‌పూత్ మరో సినిమా నటించలేదు. అంతటి భారీ విజయాన్ని అందుకున్న ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. కాస్త ఓపిక పడితే తప్పకుండా మంచి ఛాన్సులు వస్తాయని సోషల్‌మీడియా ద్వారా ఆమెకు చెబుతున్నారు. పాయల్ ట్వీట్‌ను తమ అభిమాన హీరోలు, దర్శకులకు ట్యాగ్ చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రిక్వెస్ట్ చేయడం విశేషం. అలా పాయల్‌పై తమ అభిమానాన్ని చాటుతున్నారు.





# పా.రంజిత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు!

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం (%ఎవ్బజుఎ%) అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# ఆ లిప్ లాక్ సీన్ వలన సిమ్రాన్ జీవితంలో బ్రేకప్ స్టోరీనా?

అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ సిమ్రాన్.. ఇప్పటి తరానికి తెలీదు కానీ.. అసలు ఒకప్పుడు సిమ్రాన్ అంటే సంచలనం. 90,2000ల దశకాల్లో సిమ్రాన్ అంటే అభిమానులు పిచ్చెక్కిపోయేవారు. హీరో ఎవరా అని కూడా ఆలోచించకుండా సిమ్రాన్ కోసమే ప్రేక్షకులు థియేటర్స్‌కి వెళ్లేవారు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు వంటి హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సిమ్రాన్. సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, కలిసుందాం రా వంటి హిట్ సినిమాలతో తెలుగులో తన స్థాయిని పెంచుకున్న సిమ్రాన్, కోలీవుడ్‌లోను స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. అయితే ఆమెకి సంబంధించి అనేక గాసిప్‌లు నెట్టింట హల్‌చల్ చేశాయి. సిమ్రాన్, ముందుగా విజయ్‌తో ప్రేమలో ఉందని, , ఆ తర్వాత రాజు సుందరం అనే కొరియోగ్రాఫర్‌తో రిలేషన్ పెట్టుకుందని, వారిద్దరి మధ్య సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందని, కాకపోతే కొన్ని కారణాల వలన కొన్నాళ్లకే ముగిసిందని టాక్. అయితే సిమ్రాన్ రాజు సుందరంని చాలా గాఢంగా ప్రేమించింది కాని, తమ ప్రేమను పెళ్లిగా మార్చుకోలేపోయిందని అంటారు. అందుకు దీనిని కారణంగా కూడా చూపిస్తున్నారు. సిమ్రాన్ అప్పట్లో కమల్ హాసన్‌తో వరుస సినిమాల్లో నటించింది. బ్రహ్మచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించగా, ఆ సమయంలో కమల్ హాసన్‌తో కూడా రిలేషన్ షిప్ మెయింటైన్ చేసిందనే ప్రచారం నడిచింది. అయితే బ్రహ్మచారి అనే సినిమాలో కమల్ హాసన్‌తో లిప్‌లాక్ సీన్ చేయడం రాజు సుందరంతో ఆమె సంబంధాన్ని దెబ్బతీసిందని అప్పట్లో ఎన్నో వార్తలు వచ్చాయి. సిమ్రాన్‌ను కమల్‌కు దూరంగా ఉండాలని రాజ సుందరం ఆదేశించిన ఆమె కమల్‌తో క్లోజ్‌గా మూవ్ కావడంతోనే రాజ సుందరం బ్రేకప్ చెప్పినట్టు అప్పుడు జోరుగా ప్రచారం సాగింది. మరోవైపు కమల్ హాసన్, సారిక నుంచి విడిపోయిన తర్వాత సిమ్రాన్‌తో ప్రేమలో పడ్డారని, అయితే ఇద్దరి మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు రావడం వల్ల.. కమల్ హాసన్ తన ప్రేమను గౌతమీతో కంటిన్యూ చేశారనే ప్రచారం కూడా సాగింది. ఇక రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జీగా వ్యవహరిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,